REGD. NO. A. 40

11-6-54 శుక్రవారం

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.

| సంపుటి 26 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 24 |
|---|---|---|

## వృత్తి కళాశాలల్లో సీట్లు

మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ నాడార్ ఆడంబరంలేకుండా, చేయ దలచుకున్నపని, సందడి చప్పుడు లేకుండావేసి, పూరుకుంటాడు. కొన్ని విష యాల్లో చాలాధైర్యంగాగూడా పోతాడు. అధికారానికి రాగానే రాజాజీ విద్యా విధానాన్ని రద్దుజేశాడు. ఇప్పుడు వృత్తికళాశాలల్లో స్థానాలు మునుపటిలాగా జిల్లాలవారి కోటాలు నిర్ణయించాడు. ఇదిగాక పర్సనాలిటీ పరీక్షకు యిదివరకు 50 మార్కులుంటే, యిప్పుడు దానిని 150 కి పెంచాడు. ఇది కొందరివిమర్శ లకు గురియైనా, వెనుకబడిన కొన్ని వర్గాలకు ఎక్కువ సహాయకారిగా వుండ గలదు.

# తెలంగాణాలో తలెత్తిన స్వార్థ రాజకీయాలు!
# తమనాయకత్వాలు నిలబెట్టుకొనుటకు ప్రత్యేకరాష్ట్ర నినాదం!

### ★ ఆంధ్రభావతరంగాలు ★

విశాలాంధ్ర వుద్యమానికి పురిటిలోనే సంధి కొట్టింది. విశా లాంధ్ర, విశాలాంధ్ర అంటూ - ఆంధ్ర రాజకీయాలలో ప్రాధా న్యతను కోల్పోయిన కాశీశ్వరరావు పంతులుగారు - ఎంత అరచినా అసలు తెలంగాణా తెలుగు నాయకులలోనే తెగులుబుట్టింది. విశాలాంధ్ర కావాలని కొందరు, ప్రత్యేక తెలంగాణా ఏర్పడాలని కొందరు కాంగ్రెసువాదులు వివాదపడి, బలాబలాలు తేల్చుకొను టకు ఓటింగు తీసుకొనివచ్చి, ప్రత్యేక తెలంగాణా తీర్మానమే నెగ్గించారు. కాని మొత్తం తెలంగాణాలోని 107 మంది కాంగ్రెసు ప్రతినిధులలో 44 మంది మాత్రం హాజరుకాగా, అందులో 31 మంది ప్రత్యేక తెలంగాణాను కోరినారు.

ఈ సమస్యపై తెలంగాణా నాయకుల ధోరణిమాస్తే, అధి కారంలో వున్నవారు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని, యితరులు విశాలాంధ్రను కోరుతున్నట్టు స్పష్టమౌతుంది.

తెలంగాణాను ఆంధ్రరాష్ట్రంలో కలిపితే తమ ప్రాధాన్యత పోతుందని, ప్రభుత్వంలో తమ ఆధిక్యం వుండదని, ఆంధ్రరాష్ట్ర నాయకుల నాయకత్వానికి లోబడి వుండవలసి వస్తుందని హైదరా బాద్ తెలుగు మంత్రుల వుద్దేశ్యమై వుంటుంది. ఇంతకుమినహా మరేమీ కారణం కనుపించదు.

ఇదివరలో బహుపార్టీ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ, తెలం గాణా జిల్లాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని తీర్మానించింది. కమ్యూనిష్టుపార్టీగాని, సోషలిష్టుపార్టీగాని విశాలాంధ్రనే కోరుతు న్నవి. కాని ఈ ప్రత్యేక తెలంగాణా ఆలోచన ఆ కాంగ్రెస్ నాయకు లలో చీలికల కలిగినట్లుగా వుంది. కాశీశ్వర రావు పంతులుగారు ఒక వ్యాసంలో, హైదరా బాద్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రత్యేకం తమకున్న ప్రత్యేక తెలంగాణా వుద్దేశ్యాన్ని విరమించుకున్నట్టు తనతో చెప్పినారని వివరిం చారు. కాని వారిలో యీ చివరి నిమిషం మార్పుకు కారణమేమో దురూహ్యం.

తెలంగాణాకు ప్రత్యేకసంస్కృతి లేకపో వచ్చు. కాని కొన్ని శతాబ్దాలుగా వారు అన్ని విషయాలలో వేరుగా వుంటున్నారు. కాని సమస్యలు ఆంధ్రకుగాని, తెలంగాణాకుగాని ఒకటేనని మా అభిప్రాయం. రాయలసీమలాగా తెలంగాణాకూడా చాల వెనుకబడినప్రాంతం. నీటివసతులులేవు, రహదారి సౌకర్యాలులేవు, ఆర్థికంగా యెంతో వెనుకబడినప్రాంతమిది. వి స్తీర్ణముండవచ్చు, జనాభా వుండవచ్చు, రాజ ధాని పెట్టుకొనుటకు అన్ని హంగులువున్న నగరం వుండవచ్చు కాని తెలంగాణాను అన్ని విధాల అభివృద్ధిపరచగల ఆర్థికస్తోమత లేదనేది అందరికీ తెలిసినవిషయం. అలాంటప్పుడు ప్రత్యేక తెలంగాణా నినాదంవల్ల లాభమేమిటి? తమ నాయకత్వాలు నిలువవచ్చుగాని, ప్రజలస్థితి దుర్భరమౌతుంది!

తెలంగాణా సమస్యలో కాంగ్రెస్ వారు



ఆసియాదేశాల ప్రధాన మంత్రులు. ఎడమనుండి కుడికి వరుసగా
(1) యూనూ [బర్మా] (2) జవహర్లాల్ నెహ్రూ (3) సర్ జాన్ కొటేలేవాలా [సిలోన్]
(4) డాక్టర్ ఆలీ సస్ట్రోమిడ్జోజో [ఇండొనీషియా] (5) మహమ్మద్ ఆలీ [పాకిస్తాన్]

## శాసనసభ కాంగ్రెస్‌ముఠాలు ఇందులో ప్రవేశించాయా?

రెండుగా చీలుటకు, ఆ రాష్ట్ర రాజకీయాలు కూడా కొంత కారణంగా వుండవచ్చు. హైదరాబాద్ మంత్రివర్గ ముఠా ఒకటి, దాన్ని వ్యతిరేకించే వర్గమొకటి వున్నవి. ఇందులో మొదటిదానికి డాక్టర్ చెన్నారెడ్డి, రెండవ దానికి వి. బి. రాజు చేయుతారు. వీరి యీ పోట్లాటే ఆ శాసనసభ కాంగ్రెస్ పార్టీలో ప్రతిష్ఠంభనకు దారితీయడం, పండిట్ నెహ్రూ స్వయంగా జోక్యం కలుగజేసుకొని పరిష్క రించడం జరిగింది. ఆ ముఠా రాజకీయాలే, ప్రధానమైన యీ సమస్యలోకూడా ప్రవే శించాయేమో!

తెలంగాణాజిల్లాలు ప్రత్యేకరాష్ట్రంగా వుండేదానికంటే, ఆంధ్రలో చేరితే యెన్నో లాభాలున్నాయి. అలాగే ఆంధ్రరాష్ట్రంలో చేరినదానివల్ల తెలంగాణాకే లాభంగాని, ఆంధ్రరాష్ట్రానికొచ్చే అధికసౌకర్యం ఏమీలేదు. ఏకభాష, ఏకసంస్కృతి, ఏకసాంప్రదాయం గల ప్రాంతమంతా ఏకంగావుంటే, అన్నిరం గాల్లో సమానంగా అభివృద్ధి సాధించి, కేంద్రంలో పెద్దరాష్ట్రంగా వుండుటకు కేంద్రంలో బలం కలిగివుండుటకు అవకాశ ముంటుంది. అలాకాకుండా బలహీనమైన రాష్ట్రాన్నేర్పరచుకుంటే, కేంద్రంనుండి రా వలసిన సహాయంగూడా రాదనేది గుర్తించవలసి యుంటుంది. రాజకీయంగకూడా తెలంగాణా ప్రత్యేకంగా వుండడం, యీ పరిస్థితుల్లో,

● కాంగ్రెస్ పేజీలో

## హోటల్ అంబిక

**ఉత్తమ తరగతి మిలిటరీ భోజనశాల**

శుచికి - రుచికి - మర్యాదకూ పేరొంది - కాలేజి, కోర్టులు, కలెక్టరాఫీసు లకు అత్యంత సమీపంలో వున్నది. విద్యార్థులకు అనుకూలమగు రేట్లతో తృప్తికరమైన భోజనము. పాతవారికి మా ప్రత్యేకత తెలిసిందే. కొత్తవారు ఒక్కసారి విచ్చేసిన మా విశిష్టత గమనించగలరు. శాకాహారులకుగూడా ప్రత్యేకంగా వసతిగలదు.

హోటల్ అంబిక - ట్రంకురోడ్డు - నెల్లూరు

# ఫిలిం విచారణసంఘ సిఫారసులపై ప్రభుత్వ నిర్ణయం

## 'ఫిల్ముకౌన్సిల్ ఆఫ్ ఇండియా' నిర్మాణం ప్రస్తుతం నిరుపయోగమని వివరణ

చలనచిత్ర పరిశ్రమకు సంబంధించి ఫిలిమ్ విచారణసంఘం పరిశ్రమ అభివృద్ధికి కొన్ని సూచనలతో ఒక నివేదిక సమర్పించింది. దానిపై ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు ప్రకటించింది. విచారణసంఘ సిఫారసులు, దానిపై ప్రభుత్వ నిర్ణయం దిగువ యిస్తున్నాము. సి: సిఫారసు: ని: నిర్ణయం అని గమనించవలెను. —సం. ఆ. రై.

సి. 1: ఒక సినిమాకంపెనీకి లైసెన్సు ఇవ్వడం నిరాకరించబడితే అపీలు చేసుకునే సౌకర్యం కలుగజేయబడాలి.

ని: ఈ సిఫారసు ఆమోదించబడింది. లైసెన్సులు ఇవ్వడానికి అధికారంగల ఉద్యోగి ఒకవేళ లైసెన్సు ఇవ్వడానికి తిరస్కరిస్తే, ఆయన నిర్ణయంపై అపీలుచేసుకొనే సౌకర్యం పార్టు "సి" రాష్ట్రాలకు సంబంధించి వంతవరకు 1952 సినిమాటోగ్రాఫ్ శాసనంలోని సెక్షను 12 (3) లో పొందుపరచబడింది. అస్సాం, బీహార్, బొంబాయి, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్, హైదరాబాద్, మధ్యభారత్, సౌరాష్ట్ర ప్రభుత్వాలుకూడా ఈ సౌకర్యాన్ని తమ సినిమా నిబంధనల శాసనంలో చేర్చాయి. మిగతా పార్టు "ఏ", పార్టు "బి" రాష్ట్ర ప్రభుత్వాలుకూడా అట్టి చర్యను తీసుకోబోతున్నాయి.

సి. 2: ఫిల్ములు తీయడం గ్రంథప్రచురణ కంటె అధిక ధనవ్యయంతో కూడుకున్న పని. బాలలకోసం తీయబడే ఫిల్ము, వాణిజ్య దృష్ట్యా నిలదొక్కుకోగలగడానికి చాలినంత శక్తిలేనందున కేంద్రప్రభుత్వ ఫిల్ముశాఖ, బాలల చిత్రాలను నిర్మించడానికి పూనుకోవాలి. అట్టి ఫిల్ములను వారానికొకసారి థియేటర్లలో ప్రదర్శించడానికి ఏర్పాట్లు చెయ్యాలి. వాటికి ప్రవేశరుసుము- ఫిల్ము తీయడానికి అయినఖర్చు భర్తీకావడానికి వీలయే రేటులో పెట్టాలి. వినోదపుపన్ను వాటికి వేర్పరాదు.

ని: వైజ్ఞానిక చిత్రాలు, బాలల చిత్రాలు మొదలైనవి తీయడానికి అవసరమైన సందర్భాలలో ప్రభుత్వం గ్రాంటులను ఇవ్వాలని సూత్రప్రాయంగా అంగీకరించి, బాలల చిత్రాల నిర్మాణానికి సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టంక్రింద ఒక సొసైటీని రిజిస్టరు చేయించి, తద్వారా ప్రభుత్వ ఆజమాయిషీ క్రింద ప్రజలకు ఈ విషయంలో ఎక్కువ సంబంధం ఉండేటట్లు చేయడమే మంచి పద్ధతిగా భావించబడింది. ఆ సొసైటీ స్వయంగా ఫిల్ములను తీయవచ్చు. ఆంగ్ల చిత్రాలలో మంచివని భావించబడే వాటిని దేశభాషలలో తయారు చేయవచ్చు. వాటి ప్రదర్శన అవకాశాలను గురించి రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి కృషిచేయవచ్చును. ఈ సొసైటీల స్వరూపం ఎలాఉండాలి, ప్రభుత్వం ఎంతవరకూ ధన సహాయం చేయాలి అన్న అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

సి. 3: 1948 బెర్న్ కన్వెన్షన్ ఒప్పందం ప్రకారం "సాహిత్య కళాత్మక" వస్తువుల యొక్క నిర్వచనాన్ని- సినిమాటోగ్రాఫ్ ఫిల్ములు వర్తింపచేయడానికి ఒక శాసనం చేయడం సమంజసం.

ని: బెర్న్ కన్వెన్షన్ ఒప్పందాన్ని ఆమోదించాలని పార్లమెంటు ఒక తీర్మానాన్ని చేసింది. కాపీరైటుకు సంబంధించిన ప్రస్తుత శాసనానికి బదులు అన్ని అంశాలతో కూడిన ఒక సమగ్రమైన బిల్లును విద్యామంత్రిత్వశాఖ తయారు చేస్తున్నది.

### చిత్రజగత్

— మల్లార్ —

సి. 4. (ఎ): పారిశ్రామిక వివాదాల శాసనంలోని ముఖ్యమైన సెక్షన్లు ఫిలిం పరిశ్రమకు వర్తింపచేస్తే ఫిలిం పరిశ్రమలోని కార్మికుల ప్రయోజనం కలుగుతుంది.

ని: పారిశ్రామిక వివాదాల శాసనం ఫిల్ము పరిశ్రమకు ఇంతకు ముందే వర్తింపచేయబడింది.

సి. 4 బి: ఫ్యాక్టరీల శాసనాన్ని ఫిల్ము స్టూడియోల ఉద్యోగులకు వర్తింపజేసినట్లయితే ఓవర్ టైముకు సంబంధించిన నిబంధనలకు తగినట్లుగా సడలింపచెయ్యాలి.

ని: ఫ్యాక్టరీల శాసనాన్ని ఫిల్ము స్టూడియోలకు అమలు జరిపే సందర్భంలో ఏవైనా ప్రత్యేక అవరోధాలుంటే, వాటిని ప్రభుత్వ దృష్టికి తెస్తే పరిశీలించబడగలవు.

సి 5: ఇండియానుంచి విదేశాలకు పంపబడే ఫిల్ముల విషయంలో, మూడు సంవత్సరాలలోగా వాటిని తిరిగి దిగుమతి చేసుకుంటే కస్టమ్సు సుంకం చెల్లించనవసరంలేదు. కాని ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి వ్యవధిచాలక పోతున్నందున - కాలపరిమితిని ఎక్కువచెయ్యాలి.

ని: వ్యక్తిగతంగా చేసుకోబడిన విజ్ఞప్తులను పరిశీలించి, తగిన కారణాలున్న సందర్భంలో కాలపరిమితి సడలించబడుతుంది.

సి 6: ఫిల్ముయొక్క పొడవుమీద పరిమితి విధించడంవల్ల - ఫిల్ముయొక్క ప్రమాణం పెరగదు. ఉత్పత్తి ఖర్చు తగ్గదు. పైపెచ్చు ఫిల్ము యొక్క నాణ్యతకు భంగంకలుగవచ్చును.

ని: ప్రత్యేక వినోదాలనుగురించి తీయబడే చిన్న ఫిల్ముల పొడవును తగ్గిస్తేనే ముఖ్య వినోదాలపై శ్రద్ధకలుగుతుందనీ; వార్తాచిత్రాలు, సమీక్షలు ఎక్కువగా తీయడానికి ప్రోత్సాహం కలుగుతుందనీ, అనిపిస్తోంది. దానిని పరిమితంచేయాలనీ, అవసరమైన అంశాలను తొలగిస్తే కథావిధరణ ఉన్నతస్థాయిలో వుండగలదు. "ఫీచర్" ఫిల్ముల నిడివి 11,000 అడుగులు, ట్రైలర్లు 400 అడుగులు వుండాలని భావించబడుతున్నది. ఫిల్ముల నిడివిని తగ్గించుకోవాలని ఇండియన్ ఫిల్ము ఫెడరేషన్‌కు సూచించాలని నిర్ణయించబడింది.

సి. 7: చట్టబద్ధమైన "ఫిల్ముకౌన్సిల్ ఆఫ్ ఇండియా" అనే ఒక సంస్థను నెలకొల్పడానికి సత్వర చర్యలు తీసుకోవాలి. ఫిల్ము పరిశ్రమపై ఆజమాయిషీకి సలహాలు, సూచనలు ఇవ్వడానికి; ఫిల్ముల నిర్మాణం, పంపిణీ ప్రదర్శన ఏర్పాట్లు మొదలైన విషయాలలో రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలివ్వడానికి సంపూర్ణాధికారం ఉండాలి. ఆ కౌన్సిల్, దానికిలోబడి ఉండే ఇతర సంస్థల నిర్వహణకు 60 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. వినోదపుపన్ను ఆదాయంలో నూటికి 5 మొదలు 10 వరకువరకూ ఆ ఖర్చుకు కేటాయించాలి. ఆ కౌన్సిల్‌లో ప్రభుత్వం, ఫిల్ము పరిశ్రమ, ప్రజలకు చెందిన ప్రతినిధులు ఉంటారు.

ని. ఫిల్ము పరిశ్రమలో ఈనాడు వివిధ ఘట్టాలలో అసమానతలు ఎక్కువగా వున్నందున, ప్రస్తుత పరిస్థితులలో అందర్నీ కూడగట్టుకురావడం ఇప్పుడే సాధ్యం కానందున, చట్టబద్ధమైన కౌన్సిల్ స్థాపనతో ఈ వ్యవహారాన్ని ప్రారంభించడంవల్ల ప్రయోజనంలేదు. ఫిల్ము పరిశ్రమ వ్యవహారాలను చక్కదిద్దడానికి, పెత్తనం వహించడానికి ప్రస్తుత పరిస్థితులలో

● గారవ 8 పేజీలో

ఇదిగో! మీ రేడియోసెట్టుకు కావలసిన రేడియో బ్యాటరీ!

అద్భుతమైన క్రొత్త శక్తి ఇమిడియున్నది




'బ్యాటరీ నిర్మాణముల' యీ "ఎవరెడీ" "మినిమాక్సు" రేడియో బ్యాటరీ సంపూర్ణముగా ఒక క్రొత్త సృష్టి! యితర రేడియో బ్యాటరీలలోవలె గాక యిందలి శక్తి నిచ్చు పదార్థములు ప్రతి పనాంగులమునందును దట్టముగా నిమడ్చబడినవి. ఈ 'సెల్' చదునుగానూ తేలికగానూయుండి తక్కువస్థలము నాక్రమించి శక్తివంతముగానూ నమ్మకముగానూ పనిచేయును యిదే మీ సెట్టుకు కావలసిన రేడియో బ్యాటరీ!

స్వల్పధరలో ఎంతో మన్నిక మిరిచ్చుధర నాణ్యతకుగాని ప్యాకింగుకు కాదు.

కొనుటకు చవుక అయినదీ
నమ్మకము గలిగినదీ
దీర్ఘకాలము పనిచేయునదీ




మీరుకొనే "ఎవరెడీ" "మినిమాక్సు" రేడియో బ్యాటరీ ఎందువల్ల శక్తివంతమైనదో మీ రేడియో వర్తకునడిగి తెలుసుకొనండి.

నేషనల్ కార్బన్ తయారు

NCM 3909

